# Student Study Project

## on

## LOCAL SELF GOVERNMENT – MANDAL PARISHAD

**Submitted by**

| Sl.No | Name of the student | Class | H.T.No |
|---|---|---|---|
| 1 | N MAMATHA | BA EPP T/M II Year | 20033006111510 |
| 2 | PASULA SHIVA KUMAR | BA EPP T/M II Year | 20033006111511 |
| 3 | PEDDA THAYAPPA | BA EPP T/M II Year | 20033006111513 |
| 4 | VALLABHUDAS SANGEETHA | BA EPP T/M II Year | 20033006111514 |
| 5 | VANAM SHIREESHA | BA EPP T/M II Year | 20033006111515 |


**Supervisor**

**P NANDA KISHORE**
**Department of Political Science**

**DR. BRR GOVERNMENT DEGREE COLLEGE, JADCHERLA**

**MAHABUBNAGAR DIST.**

**TELANGANA**

16

**DR. BRR GOVERNMENT DEGREE COLLEGE, JADCHERLA**

**MAHABUBNAGAR DIST.**

## CERTIFICATE

This is to certify that the present work titled "Local Self Government – Mandal Parishad" is the bonafide work N Mamatha, Pasula Shiva Kumar, Pedda Thayappa, Vallabhudas Sangeetha, Vanam Shireesha under the supervision of P Nanda Kishore, Lecturer in Political Science, Dr. BRR Government Degree College, Jadcherla. No part of this work has been submitted to any other University for the award of any Degree.

P Nanda Kishore
Lecturer in Political Science,

Principal
Dr. BRR Govt. Degree College
Jadcherla

PRINCIPAL
Dr.B.R.R. Government Degree College
Jadcherla

Date: 16/05/2022

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the present project titled "Local Self Government – Mandal Parishad" were originally carried out by us under the supervisor of P̄ Nanda Kishore, Lecturer in Political Science, Dr. BRR Government College, Jadcherla. No part of this work has been submitted to any other university for the award of Degree.

| Sl.No | Name of the student | Class | H.T.No | Signature |
|---|---|---|---|---|
| 1 | N MAMATHA | BA EPP T/M II Year | 20033006111510 | Mamatha |
| 2 | PASULA SHIVA KUMAR | BA EPP T/M II Year | 20033006111511 | P Shiva |
| 3 | PEDDA THAYAPPA | BA EPP T/M II Year | 20033006111513 | Thayappa |
| 4 | VALLABHUDAS SANGEETHA | BA EPP T/M II Year | 20033006111514 | Sangeetha |
| 5 | VANAM SHIREESHA | BA EPP T/M II Year | 20033006111515 | Shireesha |

**Date:** 16/05/2022

# స్థానిక సంస్థలు- మండల పరిషత్

మండల పంచాయతీని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. గుజరాత్, కర్ణాటకల్లో 'తాలూకా పంచాయతీ' అని, మధ్యప్రదేశ్‌లో 'జన్‌పథ్ పంచాయతీ', తమిళనాడులో 'పంచాయతీ సంఘ్', అరుణాచల్ ప్రదేశ్‌లో 'అంచల్ కమిటీ', ఉత్తరప్రదేశ్‌లో 'క్షేత్ర పంచాయతీ', ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 'మండల పరిషత్' అని వ్యవహరిస్తున్నారు.

## మండల పరిషత్ నిర్మాణం

మధ్య స్థాయిలో గల స్థానిక సంస్థ 'మండల పరిషత్'. ఇది స్థానిక సంస్థలకు సంబంధించి జనాభా, భౌగోళిక ప్రాతిపదికన విభజించిన భాగం. సాధారణంగా పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాను మండలాలుగా విభజిస్తారు. అవి రెవెన్యూ పరంగా ఉంటాయి. కాబట్టి వాటిని రెవెన్యూ మండలాలు అంటారు. జిల్లాల్లో రెవెన్యూ మండల సరిహద్దులు, మండల పరిషత్ సరిహద్దులు ఒకే విధంగా ఉంటాయి. అయితే నగరాల్లో మాత్రం రెవెన్యూ మండలాల సంఖ్యకు, మండల పరిషత్‌ల సంఖ్యకు సంబంధం ఉండదు. నగరాల్లో రెవెన్యూ మండలాలు ఉంటాయి. కానీ, మండల పరిషత్తులు ఉండకపోవచ్చు.

## మండల పరిషత్‌లో సభ్యులు :

- మండల పరిషత్ సభ్యులు.
- కో-ఆప్టెడ్ సభ్యులు.
- హోదా రీత్యా సభ్యులు
- శాశ్వత ఆహ్వానితులు
- ప్రత్యేక ఆహ్వానితులు.
- మండల పరిషత్ అధ్యక్షుడు/ఉపాధ్యక్షుడు.
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి.
- మండల మహాసభ.

**ఎంపీటీసీ :**

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యు(ఎంపీటీసీ)లను నేరుగా ఓటర్లు ఐదేళ్ల వ్యవధికి ఎన్నుకుంటారు. వీరి ఎన్నిక పార్టీ పరంగా జరుగుతుంది. సుమారు 3 వేల నుంచి 4 వేల జనాభా కలిగిన ప్రాంతాలను ఎంపీటీసీ స్థానాలుగా ఏర్పాటు చేస్తారు. ఒక మండలంలో కనిష్టంగా 7 ఎంపీటీసీ స్థానాల నుంచి గరిష్టంగా 23 స్థానాల వరకు ఉంటాయి.

కో- ఆప్టెడ్ సభ్యులు: మైనారిటీ వర్గానికి చెందిన ఒక సభ్యుడిని తమకున్న ఎంపీటీసీ స్థానాలను బట్టి ఆయా పార్టీలు కో-ఆప్టెడ్ సభ్యుడిగా ఎన్నుకుంటాయి.

హోదా రీత్యా సభ్యులు: సంబంధిత మండలంలో పూర్తిగా లేదా పాక్షికంగా తమ నియోజకవర్గ పరిధి విస్తరించి ఉన్న విధానసభ సభ్యుడు, లోక్‌సభ సభ్యుడు, ఆ మండలంలో ఓటరుగా నమోదైన రాజ్యసభ సభ్యుడు హోదా రీత్యా మండల పరిషత్‌లో సభ్యులుగా ఉంటారు. వీరికి మండలాధ్యక్షుడు, ఉప మండలాధ్యక్షుడి ఎన్నికల్లో ఓటు వేసే అధికారం ఉండదు.

శాశ్వత ఆహ్వానితులు: పై సభ్యులే కాకుండా మండల పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులుగా కింద పేర్కొన్నవారు హాజరవుతారు. వీరికి ఎలాంటి ఓటింగ్ హక్కులు ఉండవు.
జిల్లా కలెక్టర్.
మండల పరిషత్ పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచులు.
జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు.
జిల్లా పరిషత్ చైర్మన్.
జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.

ప్రత్యేక ఆహ్వానితులు : సంబంధిత మండల పరిషత్తులోని ఏదైనా రంగంలో విశేష అనుభవం ఉన్న వ్యక్తులను మండల పరిషత్ అధ్యక్షుడితో సంప్రదించి ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవొచ్చు.

**మండల పరిషత్ అధ్యక్ష/ఉపాధ్యక్షులు**

మండల పరిషత్‌కు అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉంటారు. ఎంపీటీసీ సభ్యులు పార్టీ ప్రాతిపదికపై వీరిని ఎన్నుకుంటారు. వీరి పదవీ కాలం ఐదేళ్లు.

**తొలగింపు, రాజీనామా:** అవిశ్వాస తీర్మానం ద్వారా మండలాధ్యక్షుడిని, ఉప మండలాధ్యక్షుడిని తొలగించవచ్చు. అవిశ్వాస తీర్మానం నోటీసుపై మొత్తం సభ్యుల్లో 50 శాతం సభ్యులు సంతకాలు చేసి ఆ నోటీసును సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి ఇవ్వాలి. మొత్తం సభ్యుల్లో మూడింట రెండు వంతులకు తగ్గని మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదిస్తే వారు తొలగింపునకు గురవుతారు. ఈ ప్రక్రియలో ఎన్నికైన సభ్యులు (ఎంపీటీసీలు) మాత్రమే పాల్గొంటారు. అయితే ఎన్నికైన మొదటి నాలుగేళ్లలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించేందుకు అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వీరిని అధికార దుర్వినియోగం, అవినీతి కారణాలపై తొలగించవచ్చు.

మండల పరిషత్ అధ్యక్షుడు తన రాజీనామా పత్రాన్ని మండల పరిషత్‌కు సమర్పిస్తారు. అలా కాని పక్షంలో జిల్లా పంచాయతీ కార్యనిర్వహణ అధికారికి సమర్పిస్తారు.

## ఎంపీడీవో - అధికార విధులు

మండల పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో). వీరిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. గ్రూప్-1 సర్వీసుకు చెంది ఉంటారు.

## చట్టపరమైన విధులు

- మండల పరిషత్ సమావేశాల ఏర్పాటు, అజెండా తయారుచేయడం.
- మండల పరిషత్ చేసిన తీర్మానాలను అమలు చేయడం. దీంతోపాటు మండలాల్లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు.

- గత సమావేశం నుంచి 90 రోజుల్లోపు మరో సమావేశం ఏర్పాటు చేయకపోతే ఎంపీడీవోపై క్రమశిక్షణ చర్య తీసుకుంటారు.
- మండల పరిషత్ సమావేశానికి హాజరై చర్చలో పాల్గొనవచ్చు. ఓటు వేయడానికి, తీర్మానాలను ప్రతిపాదించడానికి హక్కు లేదు. మండల పరిషత్‌కు బడ్జెట్‌ను తయారుచేసి, జిల్లా పరిషత్ ఆమోదానికి పంపాలి.
- మండల పరిషత్ పరిపాలన నివేదికను తయారుచేసి మండల పరిషత్ ఆమోదానికి పంపుతారు.

**పరిపాలనాధికారాలు :**

మండల పరిషత్‌లో పనిచేసే సిబ్బందిపై పరిపాలనా నియంత్రణ ఉంటుంది. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో బస చేయాలి. అలాగే నెలకు 16 రోజులు మండల పర్యటన చేయాలి. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బీసీ హాస్టళ్లను తనిఖీ చేసే అధికారం ఉంటుంది.

**విద్యా సంబంధిత అధికారాలు :**

- మండల పరిషత్ పాఠశాలలకు సెక్రటరీ, కరస్పాండెంట్‌గా ఉంటారు. మండల విద్యా కమిటీకి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. మండల పరిధిలోని టీచర్ల బదిలీల్లో మెంబర్‌గా వ్యవహరిస్తారు.
- గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తారు.
- మండలంలో జరిగే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అన్నీ ఎంపీడీవో పర్యవేక్షణ, నియంత్రణలో ఉంటాయి.

**మండల మహాసభ :**

మండల పరిషత్‌కు మండల మహాసభ సలహాపూర్వక అంగంగా వ్యవహరిస్తుంది. మండల పరిషత్తు పరిధిలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు, మండల పరిషత్తు సభ్యులు ఉంటారు. దీని సమావేశాలకు మండల పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షత వహిస్తారు. మండల మహాసభ.. మండల

పరిషత్తుకు సంబంధించిన వార్షిక బడ్జెట్, ఆడిట్ నివేదిక, గత సంవత్సర వార్షిక బడ్జెట్, వార్షిక పరిపాలనా నివేదిక తదితర అంశాలను చర్చిస్తుంది. మండల పరిషత్తుకు, గ్రామాల మధ్య వారధిగా జిల్లా పరిషత్తు పనిచేస్తుంది.

## మండల పరిషత్తు అధికార విధులు

- సమాజ అభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను మండల పరిషత్ అమలు చేస్తుంది.
- వ్యవసాయ రంగంలో అధికోత్పత్తిని సాధించేందుకు రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా, గొట్టపు బావుల తవ్వకం, రుణ సదుపాయాలు, ఎరువుల పంపిణీ వంటి చర్యలు చేపడుతుంది.
- గ్రామీణ వైద్యశాలలు, తాగునీటి సౌకర్యాలను కల్పిస్తుంది.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్య, కుటీర పరిశ్రమలు, మహిళా, శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది.

## ఆదాయ మార్గాలు

**మండల పరిషత్‌కు కింది పద్ధతుల్లో ఆదాయం సమకూరుతుంది**.

- రాష్ట్ర ప్రభుత్వ భూమి శిస్తు, పన్నుల్లో వాటా.
- రిజిస్ట్రేషన్ శాఖ ఆస్తి బదిలీలపై వేసే 2 శాతం సర్‌చార్జీలను గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు 3:1:1 నిష్పత్తిలో పంపిణీ చే స్తారు.
- లఘు ఖనిజాలపై కొంత సీనరేజ్ రుసుం పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్తులకు 25:50:25 నిష్పత్తిలో పంపిణీ అవుతుంది. అలాగే, ఇసుకపై వచ్చే సీనరేజ్ రుసుంను కూడా పై నిష్పత్తిలోనే పంపిణీ చేస్తారు.
- సామాజిక అభివృద్ధి గ్రాంట్లు.
- గ్రామ పంచాయతీలకు లెవీ ద్వారా వచ్చే వసూళ్లు.

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులు.
- అఖిల భారత సంస్థలు విడుదల చేసే సహాయక గ్రాంట్లు.